శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## తెలుగుదేశం పార్టీ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**చేజర్ల జూన్ 22 ప్రభాతవార్త** ఆత్మకూరు నియోజకర్గంలోని అన్ని మండలాల నియోజకవర్గ పరిశీలకులతో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి చేజర్ల మండలంలోని పెరుమాళ్ళపాడు గ్రామంలోని వ్యవసాయక్షేత్రంలో ప్రత్యేక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు జాతీయ అధినేత చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వం మేరకు ప్రతి మండలానికి ప్రత్యేకంగా కమీటిలు ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ నడుస్తుందని, ఈ సందేశాన్ని గ్రామగ్రామన ప్రజలకు చేరవేయాల్సి న బాధ్యత ప్రతి అబ్బర్వర్‌పై ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మండలంలో ప్రజలతో మమేకమై, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళేలా పనిచేయాలని సూచించారు. పార్టీ అభ్యున్నతి పట్ల భావజాలాన్ని భావజాలాన్ని వివరించే విధంగా ప్రతి అబ్బర్‌వర్ కీలక పాత్ర పోషించాలని సూచించారు. కాగా ఆత్మకూరు నియోజకవర్గాం పరిధిలోని 32 మంది భాదిత కుటుంబాల లబ్ధిదారులకు సుమారు 32 లక్షల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపీణి చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా సహకార సెంట్రల్ బ్యాంకు చైర్మన్ మెట్టుకూరి ధనుంజయరెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గం పరిశీలకులు బుల్లెట్ రమణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకురాలు మేకపాటి శాంతమ్మ, ప్రజాప్రతినిదులు మండల అబ్బర్‌వర్వర్లు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జూన్ 22 ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 95 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 38.655టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 700, ఎన్ఎఫ్‌సికి 425, పెన్నా డెల్టాకు 3300, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 93.001 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# నిరుపేద విద్యార్థులకు మాత్రమే వీఆర్ హైస్కూల్లో ప్రవేశాలు

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి
- వీఆర్ హైస్కూల్లో ఆధునీకరించిన పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసి మంత్రి, వక్ఫ్‌బోర్డు చైర్మన్, నుడా చైర్మన్



**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త-వైద్యం** నేటి తన ఉన్నత స్థితికి కారణమైన విద్యాబుద్ధులు నేర్పినటు వంటి వీఆర్‌సీ పాఠశాలను అభజవృద్ధి చేయటం కోసం బాధ్యతగా భావించి ఆధునీకరించిన ట్లుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు వీఆర్ హైస్కూల్లో చేస్తున్న అభివృద్ధి పనుల పురోగతిని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి లతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకు లను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాల క, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వినూత్నంగా ప్రవేశపెట్టిన పీ-4 పద్దతిలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. చిన్నతనంలో తనకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రస్తుత స్థితికి కారణమైన వీఆర్‌సీ పాఠశాలను అభివృద్ధి చేయడం కనీస బాధ్యతగా భావించానని, ఇందుకు తన కుమార్తెలు ముందుకు వచ్చి వీఆర్‌సీ ఆధునీకరణలో భాగం పంచుకున్నారన్నా రు. పేద, నిరుపేద విద్యార్థులకు ప్రాధాన్యతనిచ్చి వారికి అడ్మిషన్లు కల్పించడం జరిగిందన్నారు. అయితే అడ్మిషన్ల కోసం విపరీతమైన డిమాండ్ వచ్చిందన్నా రు. దాంతో ఒకటి నుండి 9వ తరగతి వరకు రెండు సెక్షన్లకు బదులుగా మూడు సెక్షన్లు ప్రారంభిస్తున్నా మని తెలిపారు. వచ్చిన దరఖాస్తు ల్లో అతి పేద విద్యార్థులను గుర్తించి ప్రవేశాలు కల్పించామన్నారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి అతి తొందరలో క్లాసులు ప్రారంభిస్తామ న్నారు. ప్రభుత్వం అందించే యూనిఫామ్‌కు అదనంగా నారాయణ విద్యాసంస్థల ద్వారా మరో నాలుగు జతలు యూనిఫామ్‌ను అందిస్తామని, అదే విధంగా పాఠశాలకు దగ్గరగా ఉన్న విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అందిస్తామన్నారు. దూర ప్రాంత విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం సైతం కల్పిస్తు న్నామన్నారు. అలాగే నారాయణ విద్యా సంస్థల ద్వారా అవసరమైన ఫ్యాకల్టీ, బుక్స్ అందిస్తామన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ-4 విధానంలో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పారిశ్రామికవేత్త డీఎస్ఆర్ గ్రూపు ఆధ్వర్యంలో రెండు పాఠశాలను ఆధునికరిస్తామన్నారు.

**నెల్లూరు ప్రజలకు చిరకాలం గుర్తుండే నేత మంత్రి నారాయణ: అబ్దుల్ అజీజ్** పేదరికంలో పుట్టిన వారు పేదరికంలోనే మగ్గిపోకూడదనే ఉద్దేశంతో విద్య ద్వారానే ఉన్నత స్థితికి ఎదుగుతారని భావించి, కేవలం పేదల కోసమే వీఆర్సీ పాఠశాలను మంత్రి నారాయణ ఆధునీకరిం చారని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తలచిన ప్రతి కార్యక్రమాన్ని ఆచరణలో చేసి చూపించే నిరంతర శ్రామికుడు మంత్రి నారాయణ అని అన్నారు.

**పేదల పక్షపాతి మంత్రి నారాయణ : నుడా చైర్మన్** నిరుపేదల చదువు కోసం ఇంత పెద్ద ఎత్తున కోట్ల రూపాయల నిధులు వెచ్చించి వీఆర్‌సీ పాఠశాలకు పూర్వ వైభవం తెస్తున్న నేత మంత్రి నారాయణ అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. కేవలం సంవత్సర కాలంలోనే మంత్రి నారాయణ చేసిన అభివృద్ధి పనులు అందరి కళ్ళ ముందు కనబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్, క్లస్టర్ ఇన్‌ఛార్జీ, టీడీపీ నేతలు, కార్పొరేషన్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## నార్త్ కోచింగ్ సెంటర్స్ మోసపూరిత ప్రకటనలను నమ్మకండి



**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త-విద్య :** వారి కోచింగ్ సెంటర్స్‌కి రాని ర్యాంకులను కూడా ప్రకటించుకుంటూ ప్రజల ను మోసగిస్తున్న నార్త్ కోచింగ్ సెంటర్స్ మోసపూరిత ప్రకటనల ను నమ్మవద్దని నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక హరనాథపురంలోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నీట్2025లో తమ విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించటం జరిగిందన్నారు. తమ విద్యార్థులు సాధించిన ర్యాంకులను తమవిగా చెప్పుకుండా ఆయా కోచింగ్ సెంటర్ ప్రజలను మోసగిస్తున్నాయన్నారు. నారాయణ మెడికల్ అకాడమీ విద్యార్థులు 1000 లోపు 9 ర్యాంకులు, ఓపెన్ క్యాటగిరీలో 161, 253, 323, 515, 546, 563, 804, 955, 962 ర్యాంకులు సాధించటం జరిగిందన్నారు. వివిధ క్యాటగిరీల్లో 13,17,38 వంటి మూడు ర్యాంకులు కైవశం చేసుకున్నామన్నారు. నీట్‌ఫలితాల అనంతరం దక్షిణాధినుండి నుండి వచ్చిన ఓ విద్యాసంస్థ తమ విద్యార్థులను ప్రలోభ పెట్టి తమకు వచ్చిన ర్యాంకులను, వారికి వచ్చిన ర్యాంకులుగా ప్రకటించుకుని మోసగించటం జరిగిందని ఆరోపించారు. ఇప్పటి వరకు ఎన్నడూ చేయని నీచ సంస్కృతికి ఆయా విద్యాసంస్థల నిర్వాహకులు చేపట్టారని, దీనిని తాము ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమన్నారు. తల్లిదండ్రులు ఇటువంటి మోసపూరిత ప్రకటనలకు ఆకర్షితులు కావద్దని కోరారు. అనంతరం ర్యాంకర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం, డీన్స్, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## కాకాణితో మూలాఖత్ అయ్యేందుకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రాక



**నెల్లూరు రూరల్, జూన్ 22, ప్రభాతవార్త** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్సీ, నెల్లూరు సిటీ సమన్వయకర్త పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ, గూడూరు సమన్వయకర్త మేరుగ మురళీధర్, సూళ్లూరుపేట సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లాకు విచ్చేస్తున్నారు అన్న సమాచారం వచ్చిన ప్రతిసారి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై పోలీసులు పిటి వారెంట్ జారీ చేసి మరో చోటుకి తరలించే ప్రయత్నం చేయడం సరికాదని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఎలాంటి అడ్డంకులు సృష్టించిన జులై 3న జగన్మోహన్ రెడ్డి జిల్లాకు విచ్చేసి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ములాకత్‌లో భాగంగా జిల్లా జైల్లో కలుస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం కాకాణి గోవర్ధన్ రెడ్డి పట్ల వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని కాకాని పూజిత అన్నారు. తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి మొదటినుంచి వైఎస్ఆర్సిపి క్యాడర్ మొత్తం అండగా నిలబడడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. జులై 3 వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లాకు విచ్చేసి తన తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శిస్తుండడం తమకెంతో ధైర్యంగా ఉందన్నారు. సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్ రెడ్డి పై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్న తీరు జిల్లాలో ఎన్నడూ ఇలాంటి సంస్కృతి చోటు చేసుకో లేదన్నారు. కాకాని గోవర్ధ న్ రెడ్డిపై అక్రమ కేసులు ఒకదాని తర్వాత మరొకటి నమోదు చేసి పోలీసులు అక్రమంగా గోవర్ధన్ రెడ్డిని నిర్బంధంలో తీసుకోవడం దుర్మార్గమన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ కేసులు విషయంలో జగన్మోహన్ రెడ్డి ఎప్పటికప్పుడు విషయాలు తెలుసుకుంటూ వారి కుటుంబానికి అండగా ఫోన్లో పరామర్శించడం జరుగుతుందన్నారు. అయితే గోవర్ధన్ రెడ్డిని వారి కుటుంబ సభ్యులను నేరుగా కలిసి పరామర్శించాలన్న ఉద్దేశంతో జులై 3వ తేదీన వైయస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లాకు విచ్చేస్తున్నారని తెలిపారు. జైల్లో జగన్మోహన్ రెడ్డి గోవర్ధన్ రెడ్డితో జిల్లా జైల్లో ములకత్ అయ్యి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి నేతలపై పెడుతున్న అక్రమ కేసులను నిలిపివేయాలి అన్నారు. లేదంటే తెలుగుదేశం పార్టీ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత చోటుచేసుకుని ఆ పార్టీపై ప్రజలే తిరుగుబాటు చేసే రోజు తప్పకుండా వస్తుందని హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వేమిరెడ్డి



**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరానికి చెందిన సయ్యద్ ఖాజా రసూల్ కుమారుడు సయ్యద్ అల్తాఫ్ అహ్మద్, షేక్ జుబేర్ అహ్మద్ పుత్రిక షేక్ సపురల వివాహ వేడుకలకు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. ఆదివారం నగరంలోని మనం తోపు మెట్రో కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వివాహ వేడుకల్లో వేమిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జంట ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణను అభినందించిన మంత్రి నారా లోకేష్




**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త-వైద్యం** రెండున్న శతాబ్దాల చరిత్ర కలిగిన నెల్లూరు వీఆర్ హైస్కూల్‌ను పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేసిన మంత్రి పొంగూరు నారాయణని స్ఫూర్తిగా అభినందిసు _న్నాను. నారాయణ పట్టుదలతో పూర్తి స్థాయిలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, అత్యాధునిక హంగులతో తాను చదువుకున్న స్కూల్‌ను అభివృద్ధి చేశారు. గత ప్రభుత్వం నిర్వహించలేక మూసేసిన ఈ స్కూల్‌లో ప్రస్తుతం అడ్మిషన్స్ ముగిసాయి అని బోర్డు పెట్టడం మార్పునకు నిదర్శనం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ కోసం గత ఏడాది కాలంగా నేను చేస్తున్న కృషికి నారాయణ మాస్టార్ సహకారం ప్రశంసనీయం అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు.

# ఈ ఏడాది అంగరంగ వైభవంగా రొట్టెల పండుగ సంబరాలు

- నెల్లూరు బారా షాహిద్ దర్గాలో రొట్టెల పండుగ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర పురపాలకపట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త - వైద్యం** మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన 415 సంవత్సరాల చరిత్ర కలిగిన నెల్లూరు బారా షాహిద్ దర్గాలో ఈ ఏడాది అంగరంగ వైభవంగా రొట్టెల పండుగ నిర్వహించనున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. నెల్లూరు బారా షాహిద్ దర్గాలో రొట్టెల పండుగ ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో ఆదివారం సాయంత్రం మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా దర్గాకు విచ్చేసిన మంత్రి నారాయణ రూరల్ ఎమ్మెల్యే సోదరుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, దర్గా కమిటీ, టీడీపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జులై 6 నుంచి ఆరు రోజులు పాటు జరగనున్నట్లు రొట్టెల పండుగ ఏర్పాట్లపై శాఖల వారీగా మంత్రి సమీక్ష నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి నారాయణ ఆదేశించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ మేరకు ఈనెల 30వ తేదీలోగా ఏర్పాట్లు అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరు బారా షహీద్ దర్గాకు 415 సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. ఇక్కడ మత సామరస్యానికి ప్రతీకగా రొట్టెల పండుగ జరుపుకొంటారని తెలియజేశారు. బారా షాహిద్ దర్గా స్వర్ణాల చెరువులో రొట్టెలు పట్టుకొంటే కోరిన కెర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం అన్నారు. అందుకే ప్రతీ ఏడాది దర్గాకు భక్తుల రద్దీ పెరుగుతుందనితెలిపారు. గతంలో పారిశుధ్య సమస్య వల్ల భక్తులు ఇబ్బంది పడేవాళ్లని గుర్తు చేశారు. 2014లో సమూలమైన మార్పులు తెచ్చామన్నారు. స్వర్ణాల చెరువులో ఘాట్ ఏర్పాటు చేసి నీరు కలుషితం కాకుండా అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహణ సరిగా జరగలేదని ఎద్దేవ చేశారు. ఈ ఏడాది రొట్టెల పండుగను అంగరంగ వైభవంగా జరిపిస్తామని మంత్రి మాటిచ్చారు. శానిటేషన్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ 2014లో నారాయణ సార్ మంత్రిగా ఉన్నప్పుడు రొట్టెల పండుగని రాష్ట్ర పండుగగా ప్రకటించారని గుర్తు చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా రొట్టెల పండుగ జరుగుతోందన్నారు. రొట్టెల పండుగకు ప్రతీ ఏడాది భక్తులు సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. టీడీపీ హయాంలో రొట్టెల మార్పిడికి ఘాట్, టాయిలెట్స్ ఏర్పాటు చేశామన్నారు. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో శానిటేషన్‌కి పెద్ద పీట వేశారని తెలిపారు. మంత్రి చొరువతో 9 కోట్లతో జీ ప్లస్ వన్ మస్‌జీద్ వచ్చే పండుగలోపు నిర్మిస్తామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డీఎస్పీ సింధు ప్రియ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, వివిధ శాఖల విభాగాధిపతులు, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :** నెల్లూరు రాంజీ నగర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నెల్లూరు సిటీ యువ నాయకులు పర్వతరెడ్డి లోకేష్ రెడ్డి యనమల చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో యువత బైక్ ర్యాలీగా తరలివచ్చి పెద్ద ఎత్తున బానిసంచ పేల్చి, తీన్మార్ డప్పులతో సందడి చేశారు. అనంతరం భారీ గజమాలతో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. యువతతో కలిసి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి 25 కేజీల భారీ కేక్ ను కట్ చేసి తన అభిమానులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో వై సి పి యువత, ఉమర్, అబ్దుల్, పెంచల బాబు, శేఖర్, జయవర్ధన్, భవదీశ్, తదితరులు పాల్గొన్నారు.

## యువత పోరును విజయవంతం చేయండి



**ఉదయగిరి, జూన్ 22, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంగా ఉద్యోగం, ఉపాధి, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను మోసం చేసిన వైనాన్ని ఖండిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశానుసారం యువజన విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 9.30 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, నెల్లూరు నందు నిరసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నిరసన అనంతరం కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరుగును. కావున ఈ యువత పోరు నిరసన కార్యక్రమానికి యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మహాలక్ష్మిని సత్కరించిన బిసిఇఎఫ్



**కావలిరూరల్, జూన్22 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో గాయత్రినగర్‌లో నివాసముంటున్న ఎలమందల మహాలక్ష్మిని కావలి బిసిఇఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిసిఇఎఫ్ జిల్లా నాయకులు వి.మాధవ, కావలి డివిజన్ కన్వీనర్ టి.నరసిం హారావులు మాట్లాడారు. ఇటీవల జరిగిన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో మహాలక్ష్మి 592 మారు ్కలు సాధించి అత్యంత ప్రతిభ కనపర్చారన్నారు. మహాలక్ష్మి తండ్రి వై.కొండయ్య సచివాలయ పంచాయితి సెక్రటరిగా, తల్లి రామలింగమ్మ కావలి సబ్‌కోర్టునందు జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారన్నారు. వివిధ పోటీపరీక్షలలో అత్యంత ప్రతిభ కనపర్చిన వెనుకబడిన తరగతుల విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిలో స్ఫూర్తిని నింపుతున్నామని తెలిపారు. ఇటీవల ఎంబిబియస్‌లో అత్యుత్తమ ర్యాంకును కైవసం చేసుకున్న పి.మేఘనేశ్వరి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన యామల వెంకట గ్రీష్మలను సైతం వారి స్వగృహాలలో ఘనంగా సత్కరించడం జరిగిందని తెలిపారు. బిసి విద్యార్థుల అభ్యున్నతికోసం మరెన్నో కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసిఇఎఫ్ పట్టణ నాయకులు పి.చెన్నకృష్ణయ్య, కె.నరసిం హారావు, వై.రమణయ్య, కె.రామకృష్ణ, బి.శ్రీనివాసులు, టి.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ డివిజన్‌కు దరఖాస్తు చేసుకోవాలి



**ఉదయగిరి, జూన్ 22, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని గత ప్రభుత్వం రీ సర్వే చేసిన భూములను రీ సర్వేలో జాయింట్ ఎల్‌పీఎంలు నమోదైన రైతులు సబ్ డివిజన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఉదయగిరి తహశీల్దార్ రామ్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేదీ లోపు ఆయా సచివాలయాల్లో రూ.50లు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## సాంప్రదాయబద్ధంగ పోలేరమ్మ పొంళ్ళు



**జలదంకి, జూన్22, ప్రభా తవార్త:** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, భక్తుల కొంగ బంగారంగ విరాజి ల్లుతున్న గ్రామ దేవత పోలేరమ్మ పొంగళ్ళు జలదంకి పంచా యతి పరిదిలోని టంకం వారిపాళెంలో ఆదివారం సంప్రదాయ బద్దంగ నిర్వహిం చారు. శనివారం అట్ట హాసంగ ప్రారంభమైన వేడుకలు రెండవరోజు విశేషపూ జలు, మొక్కు బడు లు, నైవేద్యాల సమర్పణ వంటి కార్యక్రమాలతో అమ్మవారికిభక్తిపారవశ్యమైన వేడుకలు చేపట్టారు. ఉదయం గ్రామంలో నైవేద్యాలు తలలపై పెట్టుకొని పెద్దసంఖ్యలో మహిళలు పోలేరమ్మతల్లి కరుణించుమాత అంటు జేజేలు పలుకుతు డప్పుసవ్వళ్ళు, బాణాసంచాపేలుళ్ళు, పూనకాలతో గణాచారులు చిందులమద్య గట్టుపల్లిరోడ్ వెంట బారీ ఉత్స వం సాగి గ్రామ పడమటి వైపున పొలాలమద్యన వున్న గుడివద్దకు చేరుకున్నారు. గుడివద్ద పెదకా పు, పెదగొల్ల అమ్మ వారకి చేయవలసిన తతంగాలకు సంబందించిన సెలవు ప్రకటించడం అనంతరం పూజా దికార్యక్రమాలు దిగ్విజయంగ జరిగాయి. ఈ సందర్భంగ అమ్మ వారివే డుకలకు విచ్చేసిన భక్తజనం, బందు వర్గంతో ఆప్రాంతం ఆద్యాత్మిక పారవశ్యంతో మునిగి పోయి ంది. సుదీర్గకాల విరామమనంతరం గ్రామ పెద్దలు పోలేరమ్మ పొంగళ్ళకు నిర్ణయించడం వంటి వాటిని దృష్టిలో పెట్టుకొని పకడ్బంది ఏర్పాట్లు చేశారు. దీంతో వేడుక వైభవంగ సాగి జయజయద్వానాలతో ముగిసి ంది.

## విద్యాసామగ్రి పంపిణి

**వరికుంటపాడు, జూన్22, ప్రభాతవార్త:** మండల ంలోని తూర్పుచెన్నంపల్లి గ్రామంలోవున్న ఆదర్శసే వాసంస్థ ఆద్వర్యంలో ఆత్మకూరు ఎడ్నమ్మ మెమోరియల్ క్రిష్టయన్ ఫౌండేషన్ సహకారంతో 52మంది ఎస్‌సి కాలనీలోని విద్యార్థిని, విద్యార్థు లకు విద్యాసామగ్రిని పంపిణిచేశారు. నోటు పుస్తకా లు, జామెంట్రి బాక్స్‌లు, పాడ్స్, వాటర్‌బాటిళ్ళను పౌండేషన్ అదికారప్రతినిది పి ఎడ్వర్డు, ఆదర్శ సేవా సంస్థ చైర్మన్ బక్కా ఆదెయ్యలు విద్యార్థులకు అంద జేశారు. విద్యార్థిని విద్యార్థుల తల్లి, దండ్రులు ఈ సందర్భంగ తమ ఆనందాన్ని వ్యక్తంచే శారు. ఆదర్శసంస్థ ప్రదానకార్యదర్శి బక్కా ప్రియాంక తదితరలు పాల్గొన్నారు.

## అల్లూరు అంజయ్య నాయుడు కాలనీలో దొంగతనం



**అల్లూరు, జూన్ 22 ప్రభాతవార్త:** అల్లూరు అంజయ్య నాయుడు కాలనీలో కొడూరు ఉమాదేవి ఇంట్లో దొంగలు పడి 13 సార్లు బంగారు దోచుకెళ్లారు బాధితురాలు ఉమాదేవి వివరాలు మేరకు గురువారం నాడు నెల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె తల్లిని చూసేందుకు వెళ్లి తిరిగి ఆదివారం ఉదయం ఇంటికి రాగా తలుపులు తెరిచి ఉన్నాయి బీరువాను పగలగొట్టి లోపల ఉన్న 13 సార్లు బంగారు నగలు దొంగలు దోచుకెళ్ళారని లబోదిబో మన్నారు కూలి పనులు చేసుకుని జీవనం సాగించే మాకు పోలీసులు నాయకులు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు

## కలువాయి వాసవీ క్లబ్ ఆద్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు



**కలువాయి జూన్ 22 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలోని వాసవీ క్లబ్ మండలశాఖ ప్రెసిడెంట్ సోమిశెట్టి మహేష్ కుమార్ ఆద్వర్యంలో పలు విస్తృత సేవా కార్యక్రమాలను కలువాయిలో నిర్వహించారు. వాసవీక్లబ్ ఇంటర్ నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణా ఆదేశానుసారం డాన్టు డస్క్ కార్యక్రమంలో భాగంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ తెలిపారు. వాసవీ క్లబ్ ఇంటర్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాటూరి నరసింహం, ఐపిసి రంగస్వామి, ఆర్‌సి హనుమాల శెట్టి కామాక్షిలు నిర్వహించిన సేవా కార్యక్రమాలలో పాల్గొని వికలాంగులకు దుప్పట్లు, రోజు వారిఅవసర సామాగ్రి వాటర్ డ్రమ్ములు చెప్పులు కుటుకునే వారికి ఉపకరించే ఉపకరణాలతో కిట్టు వితరణ రైతులకు ప్రత్యేకంగా సన్మాన కార్యక్రమాం, విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేశారు. ఉదయాస్తామన సేవలు, కమ్యూనిటి సేవా సౌరబాలు కార్యక్రమాలలో భాగంగా సేవకే ప్రాధాన్యత కల్పిస్తు ఈకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఇంటర్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాటూరి నరసింహం అన్నారు. ఈకార్యక్రమంలో వాసవీక్లబ్ ట్రెజరర్ కొమ్మురు హజరత్‌బాబు, కలువాయి వాసవీక్లబ్ మాజీ సభ్యులు, సోమిశెట్టి చంద్రశేఖర్, పెసల వేణుగోపాల్, నటకల హరికృష్ణా, ఆత్మకూరు హరీష్, కృష్ణా, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికపై అమానుష ఘటన



**ఇందుకూరుపేట, జూన్ 22, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని కుడితిపాలెం కాకర్ల దిబ్బలో నివాసముంటున్న గిరిజన బాలిక చెంచమ్మ(10)పై అమానుష ఘటన చోటు చేసుకుంది. బాలిక నిద్రిస్తున్న సమయ ంలో పక్కింటి వారి సెల్‌ఫోన్ దొంగతనం చేసిందని అనుమానంతో గరిట కాల్చి కాళ్లు, చేతులు, ముఖం మీద వాతలు పెట్టిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. తల్లిదండ్రులు లేని చెంచమ్మ పినతల్లి మాణిక్యం దగ్గర జీవనం సాగిస్తుంది. ఆదివారం గరిటతో కాల్చిన సంఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికుల ముందు చిన్నారి చెంచమ్మ కన్నీరు మున్నీరైంది. విషయం తెలుసుకున్న ఎస్సై నాగార్జునరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి పినతల్లి మాణిక్యంతో సహా ఐదు మందిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

## చెన్నకేశవస్వామి కొలుపులలో పాల్గొన్న ఎమ్మెల్యే



లింగసముద్రం, జూన్ 22, ప్రభాతవార్త మండలంలోని గంగపాలెంలో ఆదివారం జరిగిన చెన్నకేశవస్వామి కొలుపుల కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. చెన్నకేశవస్వామికి జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. గ్రామంలో వేడుకగా జరుగుతున్న కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి మాలకొండయ్య, అత్తింటి రంగయ్య, అత్తింటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన సీతారాముల ఉత్సవాలు



**ఉదయగిరి, జూన్ 22, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని సున్నంవారి చింతల గ్రామంలో శుక్రవారం నుంచి ప్రారంభమైన సీతారాముల ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆనందోత్సవాలతో ఉట్టిగట్టు వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి వాహనంతో కొలువు తీర్చారు. సీతారాముల ఉత్సవంలో భాగంగా పొంగళ్ళు పొంగించి దేవుడికి ప్రసాదాలు స్వీకరించి భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టి ఆనందోత్సవాలతో ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త, నాయకులకు అండగా ఉంటాం..

### మండలాధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్



**ముత్తుకూరు, జూన్ 22, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ కష్టకాలం నుంచి పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన ప్రతి టిడిపి కార్యకర్త, నాయకులకు అండగా ఉం టామని మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున నాయుడు పేర్కొన్నారు. ఆది వారం మండలంలోని మామిడిపూడి పం చాయితీలో మామిడిపూడి గ్రామానికి చెందిన మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డిని ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ పదవులు ఇచ్చినందుకు సర్వేపల్లి శాసన సభ్యులుకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. అధ్యక్షులు పదవి తీసుకోవడం ప్రతి కార్యకర్త, నాయకులను కలుపుకొని వెళ్ళి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆగస్టు నుంచి బస్సు సౌకర్యం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరైన మామిడిపూడి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సరస్వతి సుబ్బారావు, హరేంద్ర రెడ్డి, కాకి బాబు, తాడిపర్తి సుబ్రమణ్యం, కామిరెడ్డి ప్రతాప్ రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు అపార అనుభవంతో గాడిలో పడుతున్న ఆర్థిక వ్యవస్థ: మంత్రి నారాయణ





నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు ములుముడి బస్టాండ్ సెంటర్‌లో రూ.15 లక్షలతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్లకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శంకుస్థాపన చేశారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి మహిళలు పూల వర్షం, కురిపిస్తూ, బాణసంచాలు మంగళవాయిద్యాలతో మంత్రికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. తమ ప్రాంతానికి వచ్చిన మంత్రికి మార్వాడి మహిళలు మంగళ హారతులు ఇచ్చారు. అభివృద్ధి ప్రదాతకు జేజేలంటూ నినాదాలు హోరెత్తించారు. అనంతరం వారందరితో కలిసి సీసీ రోడ్డుకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ రోడ్డు శంకుస్థాపనకు వచ్చిన తనకు ఇక్కడి వారి చూపిస్తున్న అభిమానం ఎన్నటికి మరువలేనన్నారు. నేడు శంకుస్థాపన చేస్తున్న ఈ రోడ్డును మరో నెల రోజుల్లో ప్రారంభోత్సవం చేస్తానని హామీ ఇచ్చారు.



2014లోనే మంత్రిగా 5250 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించానని గుర్తు చేశారు. 80 శాతం పనులు కూడా అయిపోయాయన్నారు. అయితే వాటిని గత ప్రభుత్వం తమపై అక్కసుతో ఆపేసిందని మండిపడ్డారు. దాంతో పాటు ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని ఎద్దేవ చేశారు. ప్రజలు కట్టిన పన్నులను కూడా దారి మళ్లించారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ చేతకాని పరిపాలనతో రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకొందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు అపార అనుభంతో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని మంత్రి భరోసా ఇచ్చారు. హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు. కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇన్‌ఛార్జ్ ధర్మవరం గణేష్, 47వ డివిజన్ కార్పొరేటర్ రామకృష్ణ, టీడీపీ నేతలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలాధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్‌ను కలిసిన బ్రహ్మదేవం టిడిపి నాయకులు



**ముత్తుకూరు, జూన్ 22, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలాధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్‌ను మర్యాదపూర్వకంగా బ్రహ్మదేవం టిడిపి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువలు కప్పి ఆదివారం సన్మానించారు. అనంతరం వారు బ్రహ్మదేవంలోని సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ తన పాత మిత్రులను కలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మండలాధ్యక్షుడిని సన్మానించిన వారిలో బ్రహ్మదేవం మాజీ తెలుగు యువత నాయకులు, బ్రహ్మదేవం మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు భరద్వాజ శ్రీనివాసులు, గ్రామ యూనిట్ ఇంచార్జి పిన్నపరెడ్డి దయాకర్ రెడ్డి, పి. లక్ష్మి ప్రసాద్, సీనియర్ నాయకులు బొబ్బేపల్లి అంకయ్య, పల్లాల రవి, గ్రామ కమిటి ఆర్గనైజింగ్ సెక్రటరీలు భరద్వాజ మధుసూదనరావు, ఇడంపల్లి శివయ్య తదితరులు ఉన్నారు.

## శరవేగంగా సాగుతున్న రోడ్డు పనులను పరిశీలించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి




**నెల్లూరు రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని బట్వాడిపాలెం సెంటర్ నుండి డైకాస్ రోడ్డు వరకు జరుగుతున్న ప్రధాన రహదారి పనులను తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్కు పలు సూచనలు అందించారు. ఎక్కడ క్వాలిటీ లో కాంప్రమైజ్ కాకుండా పనిచేయాలని తెలి పారు. ఎన్ని రోజుల్లో పనులు పూర్తవుతాయో అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు ఎలాంటి ఆటంకం కలగకుండా సర్వేజనా పనులు పూర్తి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఇ.ఇ. శేషగిరిరావు, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, టిడిపి నాయకులు దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో బిజెపి

**పొదలకూరు, జూన్ 22, ప్రభాతవార్త :** బిజెపి పార్టీ భారత దేశపు అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ సంవత్సరం అడుగుపెట్టిన సందర్భంగా పొదలకూరు మండల బిజెపి అధ్యక్షుడు పూల ప్రశాంత్, ఉపాధ్యక్షుడు చొప్ప వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గురుస్వామి సీనియర్ నాయకులు చింత గింజల సుబ్రహ్మణ్యం, కరపత్రాలు, ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు చింత గింజల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 11 సంవత్సరాలు పరిపాలనలో బిజెపిపార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన నరేంద్ర మోడీ గారు, ప్రధానమంత్రి గరీఫ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా 81 కోట్లకు పైగా, రాష్ట్రంలో 2.68 కోట్లకు పైగా, ఉచిత బియ్యం అందిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి కిసాన్ యోచన పథకం ద్వారా రైతులకు 6000 వార్షిక సహాయం దేశంలో మొత్తం 3.7 లక్షల కోట్లు రాష్ట్రంలో 17 వేల కోట్ల పంపిణీ చేసినారు, దేశభద్రత అంటేనే నరేంద్రమోడీ దేశరక్షణ కోసం ఆపరేషన్ సింధూర్ ద్వారా తొమ్మిది ఉగ్రవాద స్థావరంలో ధ్వంసం చేయబడినవి మన సైనికశక్తి ఇది నిదర్శనం మనదేశమే మన జాతీయ భద్రతే మన నరేంద్రమోడీకి ముఖ్యమన్నారు. అదే విధంగా పొదలకూరు మండలంలో బిజెపి పార్టీ తరఫున 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన అభివృద్ధిని ఈ కరపత్రం ద్వారా ప్రతి ఒక్కరికి తెలియచేయాలని ప్రతి ఇంటికి ప్రతి మనిషికి అందజేయాలని ఈ కరపత్రాలు పంపిణీ చేశారు. బిజెపి సీనియర్ నాయకులు రాచపుటీ ధనుంజయరావు, బిజెపి టౌన్ అధ్యక్షులు ఓబులేష్, కార్యదర్శి జనార్ధన్రెడ్డి, సీనియర్ నాయకులు పిచ్చయ్య, బిజెపి మండల చేనేత సెల్ అధ్యక్షులు పైడాకుల పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి రూపంలో అంకమ్మ తల్లి



**విడవలూరు, జూన్ 22, ప్రభాతవార్త :** గ్రామ దేవతగా వెలసియున్న శ్రీ అంకమ్మతల్లికి ఆదివారం వివిధ రకాల అలంకరణ పూజలు చేశారు. ఉదయం నుండి అభిషేకం, కుంకుమర్చిన, సాయంత్రం పూల అలంకరణ, రాత్రి పల్లకి సేవ, కార్యక్రమాలను అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి తీర్థ ప్రసాదాలు సమర్పించి దర్శించుకుని స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా కోవూరు మార్కెటింగ్ మాజీ చైర్మన్ పుండ్ల అచ్యుత రెడ్డి, ఆది శేషారెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అర్చకులు కొన్నగిరి పాల్గొన్నారు.

## ప్రజల కోసమే ప్రజా వేదిక : తహసిల్దార్



**కొడవలూరు, జూన్ 22, ప్రభాతవార్త:** నేడు జరిగే ప్రజా వేదిక పరిష్కార కార్యక్రమంలో మండల ప్రజలు పాల్గొని వారి సమస్యలను తెలియపరచాలని తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. మండల ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న స్వచ్ఛందంగా తెలియపరచి వారి సమస్యలు పరిష్కరించుకోవాలని తెలియజేశారు. రేషన్ కార్డులు లేనివారు త్వరగా ఆన్లైన్ నమోదు చేసుకోవాలి తదుపరి జిల్లా అధికారుల ఆదేశాలతో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

## పారిశుధ్య కార్మికురాలికి సాయం



**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త–వైద్యం :** జీజీహెచ్‌లో పని చేసే పారిశుధ్య కార్మికురాలికి భీమ్ వర్కర్స్ నేతలు అండగా నిలిచారు. నెల్లూరు సర్వజన ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికురాలిగా పని చేస్తున్న పసల రమణమ్మ భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో భీమ్ వర్కర్స్ యూనియన్‌కి చెందిన నాయకులు అంతా కలిసి పది వేల రూపాయలను రమణమ్మ కుటుంబానికి అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆమె కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా యూనియన్ నేతలు తెలియజేశారు. ఇప్పటి వరకు కుటుంబ పెద్దను కోల్పోయిన మూడు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుమతి, శైలజ, స్వరూప, సుబ్బమ్మ, యాదమ్మ, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలి



**బిట్రగుంట జూన్ 22 ప్రభాతవార్త:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రభుత్వ వెంటనే పునరుద్ధరించాలని జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎస్.కె. చాంద్ బాషా డిమాండ్ చేశారు. మండల భవన నిర్మాణ కార్మికుల సర్వసభ్య సమావేశం మండల సిపిఎం కార్యాలయంలో మండల సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు గత ఆరు సంవత్సరాల నుండి పూర్తిగా నిలిపివేశారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల రద్దు చేస్తూ జీవో నెంబర్ 12, 14 జారీ చేశారని దానిని వెంటనే రద్దుచేసి పథకాలను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పథకాల అమలు చేయడంతో పాటు 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి నెలకు పదివేల రూపాయలు చొప్పున పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి భవిష్యత్తు ఎజెండాను తయారుచేసి సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వంపై భవిష్యత్తులో పోరాటం చేస్తామని హెచ్చరించారు. బోగోలు మండల భవన నిర్మాణ సంఘం కార్మికుల మహాసభ. కార్యక్రమంలో జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి అల్లాడి గోపాల్, మండల భవన నిర్మాణ కార్మిక అధ్యక్షులు తుమ్మల సీనయ్య, సిఐటియు మండల కార్యదర్శి చల్లా నరహరి, సిఐటియు వర్కింగ్ ప్రెసిడెంట్ బాదుల్లా, సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్ కె అన్వర్ భాష , మండల సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య, కడనూతల శాఖ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు, విశ్వనాథరావుపేట శాఖ కార్యదర్శి రామయ్య, భవన నిర్మాణ కార్మికులు, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు



**బిట్రగుంట జూన్ 22 ప్రభాత వార్త:** బోగోలు మండలం కొండ బిట్రగుంట సమీప ద్వారకా నగర్ శ్రీ షిరిడి శేష సాయి బాబా మందిరములో 29 సంవత్సరాలు గురుపౌర్ణమి వేడుకలను విగ్రహ ప్రతిష్ట నిర్వహించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రజతోత్సవాలు జూలై 8 9 10 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించడానికి మందిర్ కమిటీ తీర్మానించడం జరిగింది. పాత బిట్రగుంట శేషసాయి మందిరంలో ఆదివారం గురుపౌర్ణమి ఏర్పాట్ల పైన మందిర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శేష సాయి మందిర వ్యవస్థాపక అధ్యక్షులు కుటుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట నిర్వహించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించే గురు పౌర్ణమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తీర్మానించడం జరిగిందన్నారు. మూడవ రోజు జులై 10 వ తారీకు గురువారం విశేషంగా మహా అన్నదాన కార్యక్రమం .ఆధ్యాత్మిక మహాసభ మధ్యాహ్నం మూడు గంటలకు రాష్ట్రస్థాయి ఎద్దులచే బండలాగు బల ప్రదర్శన ,సాంస్కృతిక భజన, కోలాట కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుపనున్నట్లు చెప్పారు కనుక మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలలో వేలాదిమంది పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఆఖరి రోజు కావలి శాసనసభ్యులు డి వి వెంకటకృష్ణారెడ్డి రాష్ట్రస్థాయి ఎద్దులచే బండలాగు బల ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి వారితోపాటు అనేకమంది రాజకీయ ప్రముఖులు భక్తులు ఆధ్యాత్మిక పెద్దలు పాల్గొంటారని చెప్పారు.

## కల్పవల్లి శ్రీ కలిగిరమ్మతల్లి





**కలిగిరి, జూన్22, ప్రభాతవార్త;** అమ్మలుగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అమ్మలకే అమ్మ అడిగిన వరములనిచ్చే అమృతవల్లి కల్పవల్లి శ్రీకలిగిరమ్మతల్లి. కలిగిరి గ్రామ దేవత శ్రీ కలిగిరమ్మ తల్లి తిరుణాళ్ల వచ్చే ఆదివారం(29వ తేదీనండి) నుండి 5రోజులపాటు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. ఆదివారంనుండి గురువారం వరకు 5రోజులపాటు తిరుణాళ్లు జరుగనున్నట్లు ఆలయ పెద్దలు తెలిపారు. ఎన్నో మహిమలు గలిగిన తల్లిగా, కోరిన కోరికలు తీర్చి ప్రజలను చల్లగా చూసే గ్రామ దేవతగా పేరు గాంచిన దేవత కలిగిరమ్మ తల్లి. కలిగిరమ్మ తిరుణాళ్లు అంటే చుట్టుపక్కలగ్రామాలకు పండుగలాంటి రోజులే. అం తేగాక కలిగిరమ్మకు ఒక చరిత్ర ఉందని పూర్వీకులు చెబుతుంటారు. కలిగిరమ్మది కలిగిరి పంచాయితీలోని పాపన ముసిలిపాలెంకు చెందిన ఆడబిడ్డగా చెబుతుంటారు. అందుకనే కలిగిరమ్మతిరుణాళ్లకు మొదటిపిలుపు దగ్గరనుండి బండ్లు తిరుగులట వరకూ పాపన వారింటినుండే వచ్చిన తరువాత మిగిలిన కార్యక్రమాలు జరుపుతారు. అంతేగాక కలిగిరమ్మతల్లి మెట్టినిల్లు కలిగిరి పంచాయితీలోని జిర్రావారిపాలెంఅని కలిగిరమ్మ జిర్రావారి కోడలని చెబుతుంటారు. అందుకోసమే రెండవ పిలుపుగానీ అమ్మవారు రెండవరోజు జిర్రావారి పాలెంనుండి పూజలందుకొని కలిగిరికి చేరుకుంటుందని చెబుతుంటారు. ఇది ఇలా ఉంటే కగిరమ్మ గుడి ప్రాంగణంలో గతంలో ఒక పుట్టు ఉండేదంటారు. ఈ ప్రాతం వ్యాపారస్తులు అధికంగా రాయలసీమ ప్రాం తానికి గతంలో కోడెల వ్యాపారాలు చేసేవారు. ఆ క్రమంలో ఈ ప్రాంతంలో మొక్కుకొని కోడెల బేరాలు వెళ్లేవారు. దానితో వారికి మంచి లాభా లు వచ్చేవని చెబుతుంటారు. అదేక్రమంలో ఓరైతు ఒకరోజు కోడెల వ్యాపారంపోతుండగా ఓ కోడె తప్పిం చుకొని కనిపించకుండా పోయిందట. దానితో ఆరైతు ఇక్కడికి వచ్చి దద్దం పెట్టుకొని తన తప్పించుకున్న కోడు కనిపిస్తే ఇక్కడ గుడికట్టిస్తానని మొక్కుకున్నాడని తెల్లారే సరికి రైతు నిద్రిస్తున్న ప్రాంతానికి కోడెవచ్చి కనిపించిందంటారు. అంతేగాక ఆరైతుకు ఆసంవత్సరం వ్యాపారంలో మంచి లాభాలు రావడంతో ఇక్కడే గుడికట్టించారని ఆగుడి శ్రీ కలిగిరమ్మ తల్లి గుడిగాప్రసిద్దిగాంచిందని కొందరు చెబుతుంటారు. అంతేగాక ఇప్పటికీ ఎవ్వరికి ఏఇబ్బందులు వచ్చినా ,ఇక్కడికి వచ్చి మొక్కుకుంటే బాదలు తీరుతాయని నమ్ముతారు. ఇక్కడ మొక్కుకున్నవారికి కష్టాలు తీరాక తిరుణాళ్లరోజుల్లోగానీ, గురు వారం నాడుకానీ ఇక్కడికి వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారు. అంతటి శక్తివంతమైన తల్లిశ్రీ కలిగిరమ్మ తల్లి. అలాంటి తల్లి వేడుకలకు కలిగిరి మండలంనుండేకాక ఇతర ప్రాంతాల వారు వచ్చి అధికంగా పాల్గొంటారు. 5రోజులపాటు జరిగే తిరుణాళ్లలోమొదటిరోజు అంకురార్పణ. ఆరోజు అమ్మవారి నిలుపు. అదేరోజు ఆలయ పెద్దలు, గ్రామ పెద్దలు మేళతాళాలమద్య సుడిమాను కొట్టే కార్యక్రమం, అనంతరం సుడిమాను నిలిపేకార్యక్రమం చేస్తారు. ఈకార్యక్రమాన్ని చూసేందుకు బక్తులు అధిక సంక్యలో పాల్గొంటా రు. రెండవ రోజు సోమవారం అమ్మవారు పుట్టినిల్లైన పాప ముసిలిపాళెంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, గ్రామ ఊరేగింపు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇక మూడవ రోజైన మంగళవారం మెట్టినిల్లు గాచెప్పబడే జిర్రావారిపాళెంలో అమ్మవారికి ప్రత్యే పూజలు, అన్నదానాలు, గ్రామ ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. నాల్గవ రోజు కలిగిరిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, గ్రామ ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహిస్తారు. 5వరోజుపూజలు, మొక్కుబడులు, బండ్లుతిరుగుట, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం 6గంటలనుండి సుడిమాను తిరిగే కార్యక్రమం. ఈసుడిమా నుకార్యక్రమంలో మొక్కులు తీరిన వారు మేకపోతులను సుడిమానుకు కట్టి గుడిచుట్టూ మూడు ప్రదక్షణలు చేయిస్తారు. అనంతరం తమ మొక్కలు తీర్చుకుంటారు. దీనితో తిరుణాళ్ల కార్యక్రమం ముగిసినట్లు ఆలయ పెద్దలు ప్రకటిస్తారు. ఈ సుడిమాను తిరిగే కార్యక్రమం అత్యంత వైబవంగా నిర్వహిస్తారు. ఈకార్యక్రమాన్ని చూసేందుకు బక్తులు పాల్గొంటారు. తిరుణాళ్ల ఐదురోజులపాటు అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పుల వాయిద్యాలు, బైనాడివారి దేవతల కథలు, ఎంతో అహ్లాదంగా కలిగిరమ్మ తిరుణాళ్లు నిర్వహిస్తారు.



## ఫీజు పోరు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**కందుకూరు, జూన్ 22, ప్రభాతవార్త :** వైసీపీ అనుబంధ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో 23వ తేదీన జరగనున్న ఫీజు పోరు కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ ఒక ప్రకటనలో విద్యార్థి యువజనులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫీజు రియింబర్స్‌మెంట్‌ను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసింది. నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కల్లబొల్లి మాటలతో సంవత్సర కాలం కూటమి ప్రభుత్వం యువతను దగా చేసిందని విమర్శించారు. ఒక పక్క విద్యార్థులు ఫీజులు చెల్లించలేక కళాశాల యాజమాన్యాలు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పాలు చేసి పరీక్షలకు విదనఆయర్థులను దూరం చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించటం చేత కాక చేతులెత్తేసిన ప్రభుత్వం ఎన్నికల హామీగా ఇచ్చిన నిరుద్యోగ భృతిని కూడా అమలు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. ఈనెల 23వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుందని, అనంతరం కలెక్టర్లకు వినతిపత్రం అందజేసి ఫీజు రియింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరటం జరుగుతుందని ఈ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులు యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

## చల్లగా చూడమ్మ మానసాదేవి



**వరికుంటపాడు. జూన్22, ప్రభాతవార్తః** చల్లగా చూడమ్మ మానసాదేవి అంటు మహిళలు పెద్దఎత్తున మొక్కులు చెల్లించుకుంటు ప్రత్యేకపూజలు నిర్వహిం చారు. తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో శ్రీమానసాదేవి అమ్మవారి బ్రహ్మో త్సవాలు అత్యంత వైభవంగ నిర్వహించారు. ఆదివారం కుంకువ పూజ, వల్మికి పూజ ,సహస్రనామార్చన, పొంగళ్ళు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చల్లా వంశస్తుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈఉత్స వాలకు ఇతర రాష్ట్రాలనుంచి కూడా తరలివచ్చి పూజా కార్యాక్రమాలలో పాల్గొన్నారు. అమ్మవారిని ప్రత్యేకంగ అలంకరించి దర్శనభాగ్యం కలిగించారకు.

## అన్ని శాఖల అధికారుల హాజరు తప్పనిసరి



**కోవూరు, జూన్22 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరైతే ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

## ప్రీ స్కూల్ బుక్స్ పంపిణీకి సిద్ధం




**కోవూరు, జూన్22 ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించి అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రీ స్కూల్ విద్యార్థులకు మెటీరియల్స్ రావడం జరి గిందని, వాటన్నింటినీ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మని ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి తెలిపారు. ప్రస్తు తం ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేం ద్రాలకు, చిన్నారులకు ప్రీ స్కూల్ కిట్స్‌తో పాటు వారికి విద్యనందించే అంగన్‌వాడీ కార్యకర్తలు కూడా ప్రత్యేకమైన మెటీరియల్స్ కూడా పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఇటీవల శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఈ ప్రీ స్కూల్ కిట్స్ ద్వారా బోధన అందించాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

## సర్కార్ బడి.. అన్నీ ఉచితమే మరీ





**కోవూరు, జూన్22 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి సెలవులు అనంతరం 12 నుంచి పాఠశాలలు పున: ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేరే ప్రతి విద్యార్థికి అన్ని రకాల సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. మౌలిక వసతులతో పాటు బ్యాగ్, పాఠ్య పుస్తకాలు, బూట్లు, బెల్టులు, తెలుగు , ఆంగ్ల నిఘంటువులు, ఏక రూప దుస్తులను ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది.

**– ఇంటింటా ప్రచారం** వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత కల్పిస్తున్న వసతులను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులకు కావాల్సిన విద్యా కిట్లు ఉచితంగా అందించడమే కాకుండా మధ్యాహ్న భోజన సదుపాయం కూడా ఉందని తల్లిదండ్రులకు నచ్చచెబుతున్నారు.

**– సంతృప్తికర భోజనం** విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన తయారీలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గత ప్రభుత్వం పిల్లలకు పెదుతున్న మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతా ప్రమాణాలను ఆశించిన మేర పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెనూలో నూతన మార్పులు తీసుకువచ్చింది. రోజుకో రకం వంటకంతో విద్యార్థులకు విభిన్న రుచులు అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ విద్యా సంవత్సరం నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ, ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యార్థులకు పెట్టే భోజనంలో సన్నబియ్యం అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దీని వలన ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం కూడా ఉంటుందని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

**– ప్రభుత్వ పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలి** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులతో పాటు విద్యా కిట్లు కూడా పంపిణీ చేస్తున్నారని, వీటిని తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రావీణ్యం, శిక్షణ కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో బోధన సాగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పాఠశాలల్లో తమ బిడ్డలను చేర్పించేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలన్నారు.

## ఆశా కార్యకర్త పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం

**జలదంకి, జూన్22, ప్రభాతవార్తః** జలదంకి మండలం గట్టుపల్లి ప్రాదమిక ఆరోగ్యకేంద్ర గట్టుపల్లి సచివాలయ పరిదిలోని చింతలపాళెం గ్రామ ఆశా వర్కర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లుఆరోగ్యకేంద్ర వైద్యాదికారిణి షేక్ షాయిస్తా అమ్రిన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. డిఎమ్అండ్‌హెచ్ఒ ఆదేశాల ననుసరించి అర్హులైన మహిళా అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరుతున్నామని అన్నారు. అర్హతకలిగిన వారు ఈనెల 26వతేది లోపు ధరఖాస్తు చేసుకోవాలని వయస్సు 25నుంచి 45లోపు వయస్సు కలవారు అర్హులని ఆమె వివరించారు. కావున ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాదికారిణి కోరారు.

## భక్తులకు దర్శనమిచ్చిన నందీశ్వరుడు

**విడవలూరు, జూన్ 22, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామికి ఆదివారం పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవారికి వివిధ రకాల అలంకరణ చేయడంతో భక్తులు వందల సంఖ్యలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. రాత్రి నందీశ్వరుడికి పూలంకరణ అత్యంత వైభవంగా చేయడం, స్వామి అమ్మవార్లను పురవీధుల్లో ఉత్సవ వేడుకలు జరపడంతో అడుగడుగున భక్తులు ప్రసాదాలు స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దండిగుంట గ్రామానికి చెందిన ఉ దాలి రామకృష్ణయ్య కుటుంబ సభ్యులు వ్యవహరించారు. బ్రహ్మోత్సవాలకు స్థానిక ఎస్సై పి. నరేష్ పై అధికారుల ఆదేశాలతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి మల్లికార్జున్ రెడ్డి, చైర్మన్ అత్తిరాల సురేష్, జూనియర్ అసిస్టెంట్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక మంచి మిత్రుడిని కోల్పోయా: వంటేరు



**కావలిరూరల్, జూన్22 ప్రభాతవార్త** ఒక మంచి మిత్రుడుగా నాకు అనేక సలహాలు ఇస్తూ, ఉన్నత మైన విలువలు కలిగిన వార్త జాతీయ దినపత్రిక సీనియర్ పాత్రికేయులు, ఆర్యవైశ్యప్రముఖులు, కావలి శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవస్థానం అధ్యక్షులు ఓలేటి నాగేశ్వరరావు మృతిపట్ల ఒక మంచి మిత్రు దుని కోల్పోయానని కావలి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఓలేటి నాగేశ్వరరావు ఇటీవల అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, తనయుడు వంశీకృష్ణతో కలిసి ఆదివారం కావలి పట్టణంలోని కొత్తబజారులోని ఓలేటి నివాసానికి విచ్చేసి ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి ఆయన మృతికి తన ప్రగాఢసంతాపాన్ని తెలియచేశారు. ఈ సందర్భంగా వంటేరు మాట్లాడారు. ఓలేటి మృతికి సంతాపం తెలియచేసే పరిస్థితి వస్తుందని కలలోకూడా ఊహించలేదన్నారు. ఓలేటి నాగేశ్వరరావు ఎప్పటినుంచో తనకు మంచి మిత్రుడని, జర్నలిస్ట్‌గానే కాకుండా ఒక మంచి మిత్రుడుగా తనకు అనేక సలహాలు, సూచనలు అందించేవారని తెలిపారు. నేను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోగాని, రాజకీయంగాగాని, నాకు అన్నివిధాలా సహాయ,సహకారాలు అందించడం జరిగిందనితెలిపారు. కావలి ప్రజలకు ఏ విధంగా సహకరిస్తే బాగుంటుందనే విషయాలలో తనకు సలహాలు ఇచ్చేవారన్నారు. కావలి చరిత్రలో ఎవరిని కించపరచకుండా చెప్పదలచినది సూటిగా చెబుతూ కావలి చరిత్రలో ఉత్తమమైన జర్నలిస్ట్‌గా పేరుగడించారని తెలియచేశారు. ఆర్యవైశ్యుల అందరి మన్నలను పొందిన నాగేశ్వరరావు ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానానికి అద్యక్షులుగా ఉండి అమ్మవారి ఆలయాన్ని నిర్మించడంలో ఆయన సేవలు ఎనలేనివన్నారు. ఓలేటి ఆత్మకుశాంతి చేకూరాలని భగవంతుడుని ప్రార్థిస్తున్నానన్నారు.ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలియేస్తూ భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే



**నెల్లూరు రూరల్, జూన్ 22, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్, అనగుంటలో కల్వర్టు పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేసారు. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చాక, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయని అన్నారు. అధికారంలోకి వచ్చాక 23వ డివిజన్ అభివృద్ధికి 4 కోట్ల 60 లక్షల రూపాయల నిధులు కేటయించమాని తెలిపారు. అన్నిరకాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తూ, మనందరికోసం కష్టం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రజలందరి ఆశీర్వదించాలన్నారు. క్లస్టర్ ఇంచార్జీ కనపర్తి గంగాధర్, కార్పొరేటర్ దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, కోక్లస్టర్ ఇంచార్జీ కుల్లూరు రాఘవేంద్రరావు, డివిజన్ అధ్యక్షులు మేకల మధు, టీడీపీ నాయకులు పాతపాటి పుల్లారెడ్డి, పాముూరు మస్తాన్ రెడ్డి, పాముూరు సుధాకర్ రెడ్డి, చల్లా సుబ్బారావు, మురళి, బాబ్జి,మల్లికార్జున, నెల్లిపూడిసుధాకర్, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, శివ,మహాలక్ష్మి, చైతన్య, శివ, వెంకటేశ్వర్లు, వెంకట రమణయ్య, నాగేశ్వర రావు, కేశవులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణను కలిసిన జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి శివశంకర్‌రావు



**నెల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త–వైద్యం** రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి శివ శంకర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. డీపీఆర్‌ఓగా బాధ్యతలు చేపట్టిన శివశంకర్‌రావు ఆదివారం ఉదయం చింతారెడ్డిపాలెంలోని నారాయణ మెడికల్ కళాశాలలో గల మంత్రి నివాసంలో మంత్రి నారాయణను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డీపీఆర్‌ఓ శివశంకర్‌ను అభినందించి, మీడియాను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ శాఖ భాగా పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే నరసరావుపేట నుంచి బదిలీపై నెల్లూరు కార్యాలయంలో విధుల్లో చేరిన డివిజనల్ పీఆర్‌ఓ రవికుమార్ కూడా మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఇకనైనా మీ తీరు మార్చుకోండి



**కోవూరు, జూన్ 22 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో కేడీలుగా, అనుమానితులుగా , రౌడీ షీటర్లుగా తమ పేర్లు నమోదైన వారు ఇకనైనా తమ తీరు మార్చుకోవాలని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ అన్నారు. కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కేసుల్లో నిందితులుగా నమోదైన వారు తమ తీరు మార్చుకుని సత్ప్రవర్తనతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు విషయాలపై అవగాహన కల్పించారు.

## పారిశుద్ధ్యం లోపిస్తున్న పల్లి సీమలు



**సంగం జూన్22 ప్రభాతవార్త** దేశానికి పట్టుమొగ్గలు పల్లిసీమలని ఎంతో మంది పెద్దలు చెప్పకనే చెప్పివున్నారు. కాని అది నేడు నెరవేరడంలేదు. మండలంలోని కొన్ని గ్రామాలకు వెళ్ళితే గ్రామంలోకి వెళ్లే మొదలు లోనేరోడ్డుకి ఇరువైపుల అత్యంత దయనీయంగా కనిపిస్తుంది. పంచాయితీలలో పంచాయితీ కార్మికులు ఉండరు. రోడ్డులు శుభ్రం చేసేవాళ్ళు వుండరు. ఎక్కడ బడ్డ చెత్త అక్కడే అత్యంత దయనీయంగా కనిపిస్తుంది.జెండాదిబ్బ లాంటి గ్రామాలకు రాబడి తక్కువ సమస్యలు ఎక్కువ, ఈ పంచాయితీకి పారిశుద్య కార్మికులు,కార్మికులు ఉపయోగించే వాహనాలు,చెత్త సంపద కేంద్రం ఏమి లేవు. గ్రామంలోనికి అడ్డుగు పెట్టగానే మొట్టమొదట రోడ్డుకి ఇరువైపులా చెత్త అత్యంత దయనీయంగా కనిపిస్తుంది. ఇకనైనా పాలకులు, అధికారులు ఇటువంటి పంచాయితీలపైన దృష్టిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓలేటి కుటుంబాన్ని పరామర్శించిన బీద, దగుమాటి



**కావలిరూరల్, జూన్22 ప్రభాతవార్త** వార్త జాతీయ దినపత్రిక సీనియర్ పాత్రికేయులు, ఆర్యవైశ్యప్రముఖులు, కావలి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అద్యక్షులు ఓలేటి నాగేశ్వరరావు ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన మృతిపట్ల రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావుయాదవ్, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డిలు ఆదివారం ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి ఆయన మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిలు మాట్లాడారు. సీనియర్ పాత్రికేయుడుగా ఓలేటి నాగేశ్వరావు సమాజానికి, పాత్రికేయరంగానికి విశేషసేవలందించారని తెలిపారు. ఆయన అకాల మృతి జర్నలిజానికి తీరనిలోటని, ఆయన క్రమశిక్షణ కలిగిన పాత్రికేయుడుగా జర్నలింజంలో విలువలతో రాణించారని తెలియచేశారు. నాగేశ్వరరావు మృతి వ్యక్తిగతంగా తమకు తీరనిలోటు అని, ఆయన తమకు చిరకాల మిత్రుడుగా ఉన్నాడని తెలిపారు. ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నగళ్ల శ్రీనివాసకిరణ్, టిడిపి నాయకులు తిరివీధి ప్రసాద్, చవల రామకృష్ణ, ఉప్పాల శ్రీనివాసులు, పట్టణ మహిళా అద్యక్షురాలు అర్షియాబేగం, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి పాలన ద్వారా ప్రతిష్ఠాత్మకంగా సూపర్‌సిక్స్ పథకాలు :ఎమ్మెల్యే



**తోటపల్లిగూడూరు, జూన్ 22, ప్రభాతవార్త** కూటమి పాలన ద్వారా ప్రతిష్ఠాత్మకంగా సూపర్‌సిక్స్ పథకాలు అమలవుతున్నాయని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొత్తపాలెం గ్రామంలో ఆదివారం శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆలయానికి విచ్చేసి పూజలు నిర్వహించారు. స్థానిక గ్రామ ప్రజలను పేరుపేరునా పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ద్వారా సూపర్‌సిక్స్ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం అన్నదాత సుఖీభవ పథకాలు ఎంతో ప్రయోజనం చేకూరుస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లలతో కలిసి ముచ్చటించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని గత ప్రభుత్వ పాలకులు ప్రభుత్వంపై అర్ధరహిత విమర్శలు చేయడం పట్ల విచారం వ్యక్తపరిచారు. శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానం పునర్‌నిర్మాణానికి టీటీడీ నిధులు వచ్చేలా ప్రయత్నిస్తానన్నారు. దేవస్థాన అర్చకుని వేతనం విషయమై ఎండోమెంట్ కమీషనర్ దృష్టికి తెస్తామన్నారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా సర్పంచ్ చేవూరు పద్మావతి స్థానిక నేత మాజీ సర్పంచ్ చేవూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, టీడీపీ నేతలు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, కోడూరు నీటి సంఘం అధ్యక్షులు బాబు నాయుడు, నెల్లిపూడి సుధా కర్, వెంకన్నపాలెం నీటి సంఘం అధ్యక్షులు చింతా సీతారామయ్య, శ్రీకుమార్‌రెడ్డి, మన్యం జితేంద్రగౌడ్, మన్యం మధుసూదన్ గౌడ్, చింతా సుమన్, గోపిరెడ్డి వెంకటేశ్వర్లుయాదవ్, గంగపట్నం సుధీర్, పామంజిరామ కృష్ణ, వెంకటేశ్వర్లు, మద్దిన అశోక్,చుక్కపల్లి మల్లిఖార్జున నాయుడు, కొత్తపాలెం ఉపసర్పంచ్ శ్రీరంగ్రీహరి, బూత్ కమిటీ సభ్యులు శ్రీరంసాయి కుమార్, స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కావలిలో రాష్ట్రస్థాయి బాడీబిల్డింగ్ పోటీలు



**కావలిరూరల్, జూన్22 ప్రభాతవార్త** నెల్లూరుజిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కావలిలోని బృందావనం కళ్యాణమండపంలో ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి మిస్టర్ సింహపురి స్టీల్‌మెన్ బాడీబిల్డింగ్ ఛాంఫియన్‌షిప్ 2025 రాష్ట్రస్థాయిపోటీలు వైభవంగా నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బాడీబిల్డింగ్ ప్రోగ్రామ్ ఆర్గనైజర్, నెల్లూరుజిల్లా బాడీబిల్డింగ్ సెక్రటరి బి.జగన్ వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ఇండియన్ బాడీబిల్డర్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ స్వామి రమేష్‌కుమార్, ఆంధ్ర బాడీబిల్డర్ అసోసియేషన్ సెక్రటరి శ్రీనివాసరాజులు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. రాజ్యసభసభ్యులు బీద మస్తాన్‌రావు, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, కావలి ఆర్డీఓ సన్ని వంశీకృష్ణ, డీఎస్పీ పి.శ్రీధర్‌లు పోటీలకు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారనితెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 150 మంది క్రీడాకారులు పది విభాగాలలో పోటీపడతారని తెలియచేశారు. ప్రతి రౌండ్‌లో 5 బహుమతులు అందచేయబడతాయని తెలిపారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో పేరున్న బాడీబిల్డర్లు ఈ పోటీలలో పాల్గొనడం శుభపరిణామమని తెలిపారు. ఒకప్పుడు భారతదేశంలో బాడీబిల్డర్లు తక్కువగా ఉండేవారని, నేడు అంతర్జాతీయస్థాయిలో భారతీయ బాడీబిల్డర్లకు మంచిపేరుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ పోటీలలో మహిళల ఫిజిక్ మోడలింగ్‌కు విశేష ప్రాధాన్యత ఇవ్వబడుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ పోటీలకు సహకరించిన వివిధ పార్టీ నాయకులకు, వైద్యులకు, దాతలకు నెల్లూరుజిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరి బి.జగన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ఉమెన్ మోడల్ ఫిట్‌నెస్ ఏషియన్ గోల్డ్‌మెడలిస్ట్ సంజన (ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్), అర్జున్ అవార్డు గ్రహీత నేషనల్ భాస్కరన్‌లు పాల్గొన్నారు.

## ఖాదర్‌బాషాకు నివాళులర్పించిన బీద, దగుమాటి



**కావలిరూరల్, జూన్22 ప్రభాతవార్త** ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందిన టిడిపి రాష్ట్రమైనారిటిసెల్ కార్యదర్శి కావలి పట్టణానికి చెందిన షేక్.ఖాదర్‌బాష(ఇట్టు) కుటుంబసభ్యులను ఆదివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదమస్తాన్‌రావులు పరామర్శించారు. ఆయన మృతికి ప్రగాఢసంతాపాన్ని వ్యక్తంచేశారు. ఖాదర్‌బాష చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ధైర్యంచెప్పి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ మహిళా అద్యక్షురాలు అర్షియాబేగం, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుచ్చిలో మట్టిరోడ్డుగా మారిన సిమెంట్‌రోడ్డు



**బుచ్చి జూన్ 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపంచాయితీలోని జెండాదిబ్బకు వెళ్లే రహదారి మట్టిరోడ్డుగా బురద గుంటల మయమైంది. ఈరోడ్డు కొద్ది దూరం బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోనే వుంది. వర్షం వస్తే పెద్దపెద్ద గుంటలతో ఈ రోడ్డు అత్యంత దయనీయంగా మారుతుంది. వాహనచోదకులు అనేక సార్లు ఈరోడ్డులో ని గుంటలలో పడి ప్రమాదాలకు గురైయ్యారు. గత ప్రభుత్వ హయాంలో కూడా ఈరోడ్డు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పందించి ఈరోడ్డు సిమెంట్ రోడ్డు వేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

## ఈ వంట గదులను ఉపయోగించుకోరా..?




**కోవూరు, జూన్22 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో గతంలోనే ప్రభుత్వం విద్యాశాఖ ఎండీఎం నిధులతో వంట గదుల నిర్మాణాన్ని చేపట్టి పూర్తి చేసింది. ప్రస్తుతం మండలంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నిర్మాణాలు పూర్తి చేసినా ఏవో ఒకటి రెండు పాఠశాలల్లో మాత్రమే ఈ వంట గదులను మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించుకుంటున్నారే తప్ప మిగతా పాఠశాలలో వాటిని స్టోర్ రూమ్‌లుగా, చెత్తను వేసే డంపింగ్ యార్డ్‌లుగా వాడుకుంటున్నారు. మొత్తం ఇంటి దగ్గర నుంచే వంట చేసుకుని తీసుకువచ్చి విద్యార్థులకు అందిస్తున్నారు. వాస్తవంగా ప్రభుత్వం విద్యార్థులకు వేడివేడిగా నాణ్యమైన భోజనాన్ని పాఠశాలలో అందించాలనే ఉద్దేశంతో ఈ వంట గది నిర్మాణాలు పూర్తి చేస్తే వాటిని సక్రమంగా ఎవరూ వాడుకుంటున్న దాఖలాలు లేవు. ఇటీవల కోవూరులోని పలు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసేందుకు వచ్చిన డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర్లు నాయక్ తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం ఏజెన్సీలు పాఠశాలలోనే వంట చేయాలని సంబంధిత ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఇప్పటికైనా ఈ వంట గదులను వాడుకుంటారా లేదా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది.

## పీపుల్స్‌పార్క్‌లో యోగాడే వేడుకలు



**నెల్లూరు,జూన్22 ప్రభాతవార్త–విద్య** నగరంలోని స్థానిక 18వ డివిజన్‌లోని పీపుల్స్ పార్కులో పార్కు నిర్వహణ కమిటి అధ్యక్షులు చినిగా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో యోగా డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో స్థానిక కార్పోరేటర్ తోటకూర అశోక్ కుమార్, 18వ డివిజన్ అధ్యక్షులు పెనక శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమౌతుందన్నారు. ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా యోగా చేయటం ద్వారా శారీరక రుగ్మతులు దూరమౌతాయని తెలిపారు. అనంతరం యోగాడేను పురస్కరించుకుని పార్కులో మెక్కలను నాటారు. ఇందుకు సహకరించిన జెనెక్స్ విద్యాసంస్దలను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో పార్కు నిర్వహణ కమిటీ కార్యదర్శి రాధా, తదితరులు పాల్గొన్నారు.

## శారీరక ధృఢత్వం క్రీడలతోనే సాధ్యం




**కావలిరూరల్, జూన్22 ప్రభాతవార్త** శారీరక ధృఢత్వం క్రీడలతోనే సాధ్యమని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. నెల్లూరుజిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కావలి బృందావనం కళ్యాణమండపంలో ఆదివారం మిస్టర్ సింహపురి స్టీల్‌మెన్ బాడీబిల్డింగ్ ఛాపింయన్‌షిప్ 2025 రాష్ట్రస్థాయిపోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు ముఖ్యఅతిథులుగా స్థానిక శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, రాజ్యసభసభ్యులు బీద మస్తాన్‌రావు, డీఎస్పీ పి.శ్రీధర్, ఇండియన్ బాడీబిల్డర్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ స్వామిరమేష్‌కుమార్, ఆంధ్రబాడీబిల్డర్ అసోసియేషన్ సెక్రటరి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ బాడీబిల్డింగ్ ప్రోగ్రామ్ ఆర్గనైజర్, నెల్లూరుజిల్లా బాడీబిల్డింగ్ సెక్రటరి బి.జగన్, తదితరులు హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించి పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ఉమెన్ మోడల్ ఫిట్‌నెస్ ఏషియన్ గోల్డ్ మెడలిస్ట్ సంజన (ఇన్‌కమ్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్), అర్జున్ అవార్డు గ్రహీత నేషనల్ భాస్కరన్‌లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 150 మంది క్రీడాకారులు 10 విభాగాల్లో పోటీపడ్డారు. విజేతలకు ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఎంపి బీద మస్తాన్‌రావులు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రతిఒక్కరూ క్రీడలపై మక్కువ పెంచుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. కావలిలో తన మామ ఆశయాలను కొనసాగిస్తూ కావలి ఖ్యాతిని జాతీయస్థాయిలో పేరు తీసుకువచ్చేలా కృషిచేస్తున్న ఆర్గనైజర్ జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, బాడీబిల్డింగ్ అభిమానులు పాల్గొన్నారు.




